



# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 299 | జూన్ 27 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



## రాత వెనుక రహస్యమేమిటి?

# కలకలం రేపుతున్న ఎక్సైజ్ అధికారి డైరీ!

సోషల్ మీడియాలో వైరల్‌గా మామూళ్ల చిట్టా..

### నిజామాబాద్ ఎక్సైజ్ శాఖలో కలకలం

- కల్లు బట్టీల వారీగా నెలవారీ మామూళ్ల లెక్కలు ఉన్నట్లు ప్రచారం
- ప్రతి నెల రూ.1.5 లక్షల నుండి రూ.2 లక్షల వరకు అక్రమ వసూళ్లు?
- శాఖలో మరికొందరు అధికారులు కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే అనుమానాలు!
- డైరీ ప్రామాణికతపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి!



**డైరీ వివరాలు నిజమా? అబద్ధమా? విచారణ తరువాతే వాస్తవాలు వెలుగులోకి!**

**మన దునియా,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా:జూన్ 26**

నిజామాబాద్ ఎక్సైజ్ శాఖలో ఓ అధికారికి సంబంధించినట్లు ప్రచారంలో ఉన్న డైరీ పేజీలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కలకలం రేగింది. కల్లు బట్టీల వారీగా నెలవారీగా వసూలు చేయాల్సిన మామూళ్ల వివరాలు అందులో ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఈ డైరీలోని రాతలు నిజమేనా? ఎవరు రాశారు? అందులో పేర్కొన్న లెక్కలు వాస్తవమేనా? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ఎక్సైజ్ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి అక్రమాస్తుల కేసులో ఏసీబీకి చిక్కిన నేపథ్యంలో, ఈ కొత్త డైరీ వ్యవహారం మరింత సంచలనంగా మారింది. శాఖలో మరికొందరు అధికారులు కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే

## 755 కోట్లతో బంగారు ఉంగరాల పథకం.. తమిళనాడు ప్రభుత్వ నిర్ణయంపై మిశ్రమ స్పందన

**తమిళనాడులో 'తైమామన్ తంగ మోదిరం' అనే కొత్త పథకం ప్రారంభం**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టిన శిశువులకు 1 గ్రాము బంగారు ఉంగరం బహూకరణ**

**ఏటా రూ. 755 కోట్ల వ్యయంతో 4.42 లక్షల మందికి లబ్ధి**

**పథకంపై ప్రజారోగ్య నిపుణుల నుంచి విమర్శలు, సూచనలు**

**సీఎం విజయ్ పుట్టినరోజు నుంచి జన్మించిన శిశువులకు ఈ పథకం వర్తింపు**

తమిళనాడు ప్రభుత్వం ఒక వినూత్న సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన ప్రతి శిశువుకు 1 గ్రాము బంగారు ఉంగరాన్ని బహుమతిగా అందించనున్నట్లు

(మిగతా 2వ పేజీలో..)



## మంత్రి లోకేశ్ తో సమావేశం... ఆసక్తికరమైన అంశాలను వెల్లడించిన టీచర్లు



సింగపూర్ విద్యావిధానం అత్యంత క్రమశిక్షణతో, విజ్ఞానదాయకంగా ఉందని, అక్కడి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్నారని ఇటీవల సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్లివచ్చిన ఉత్తమ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ యాత్రకు వెళ్లిన 37 మంది ఉపాధ్యాయులు శుక్రవారం ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ తో సమావేశమయ్యారు. ఈ

(మిగతా 2వ పేజీలో..)

## రాహుల్ గాంధీపై 'మిస్సింగ్' పోస్టర్లు... బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

**రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలే లక్ష్యంగా బీజేపీ విమర్శలు**

**'లాపతా రాహుల్' పేరుతో సామాజిక మాధ్యమాల్లో పోస్టర్లతో క్యాంపెయిన్**

**రాహుల్ టూర్ల ఖర్చుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న కమలదళం**

**రాహుల్ ప్రపంచస్థాయి నాయకుడని కాంగ్రెస్ కౌంటర్**

ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తరచూ చేపడుతున్న విదేశీ పర్యటనలను లక్ష్యంగా చేసుకుని బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ మేరకు 'మిస్సింగ్ రాహుల్ (లాపతా రాహుల్)' పేరుతో సరికొత్త పోస్టర్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆయన పర్యటనల కోసం చేస్తున్న ఖర్చులపై

(మిగతా 2వ పేజీలో..)



## తెలంగాణకు బంపర్ ఆఫర్! కేంద్ర కేబినెట్‌లోకి ఇద్దరు!? ఓ రెడ్డి.. ఓ బీసీ..!?

**మన దునియా,న్యూఢిల్లీ:జూన్ 26**

తెలంగాణపై బీజేపీ సీరియస్‌గానే ఉన్నది. అధికారం దక్కించుకోవడమే కేంద్రంగా ఏమి చేయాలో అన్నీ చేయడానికి సిద్ధపడింది. సేమ్ చంద్రబాబు తరహాలో. అవును..చంద్రబాబు కూడా ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసినవాడు. పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పుడు.. ఏటికి ఎదురీదుతున్నప్పుడు.. ఎవరితోనైనా చేతులు కలుపుతాడు... అంతిమ లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడం..!ఇప్పుడు మోడీ, అమిత్ షాల ద్వయం తెలంగాణను తమ ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నది. వ్యూహాలకు మరింతగా పదును పెడుతున్నది. మరో రెండు, మూడు రోజుల్లో కేంద్రం చేపట్టబోయే కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో తెలంగాణకు

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## రాహుల్ గాంధీపై 'మిస్సింగ్' పోస్టర్లు... బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నలు సంధిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఈ క్యాంపెయిన్‌ను ఉధృతం చేసింది. ఈ ప్రచారంలో భాగంగా పలు సినిమా పోస్టర్లను మార్ఫింగ్ చేస్తూ బీజేపీ నేతలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. "ఛడ్ దే ఇండియా", "రాహుల్ ఇన్ పారిస్", "పరదేశ్" వంటి పేర్లతో వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాను 'పర్యటనల నేత'గా మార్చాలని కొందరు బీజేపీ అధికార ప్రతినిధులు ఎద్దేవా చేశారు. ఢిల్లీ బీజేపీ యూనిట్ "స్వదేశ్ వర్సెస్ పరదేశ్" పేరుతో పోస్టర్ విడుదల చేయగా, గోవా బీజేపీ రాహుల్ గాంధీ థాయ్‌లాండ్‌లో విహారయాత్ర చేస్తున్నారా? అంటూ ప్రశ్నించింది.బీజేపీ నేతలు షెహజాద్ పూనావాలా, ఆర్పీ సింగ్ వంటి వారు రాహుల్ పర్యటనల ఖర్చు, పారదర్శకతపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు సుమారు 55 సార్లు విదేశీ పర్యటనలు చేశారని, వీటికి దాదాపు రూ.60 కోట్లకు పైగా ఖర్చయి ఉండవచ్చని వారు అంచనా వేశారు. ఆయన వెల్లడించిన ఆదాయానికి, ఈ పర్యటనల ఖర్చులకు ఏమాత్రం పొంతన లేదని, ఈ పర్యటనలకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు.అయితే, బీజేపీ చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ పార్టీ అంతే ధీటుగా తిప్పికొట్టింది. రాహుల్ గాంధీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడని, ప్రపంచవ్యాప్తంగా ఆయనకు ఆహ్వానాలు అందుతుంటాయని పేర్కొంది.ఇవన్నీ కేవలం రాజకీయ ప్రేరేపిత ఆరోపణలని కొట్టిపారేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ ఈ విషయంపై స్పందిస్తూ, "రాహుల్ గాంధీ కేవలం మన దేశ నాయకుడే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఆయన్ను గొప్ప నాయకుడిగా భావిస్తారు. అందుకే వివిధ దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుంచి ఆయనకు నిరంతరం ఆహ్వానాలు వస్తుంటాయి" అని స్పష్టం చేశారు.

## మంత్రి లోకేశ్ తో సమావేశం... ఆసక్తికరమైన అంశాలను వెల్లడించిన టీచర్లు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా సింగపూర్‌లో తాము గమనించిన అంశాలను, వాటిని రాష్ట్రంలో అమలు చేసే అవకాశాలను వారు మంత్రికి వివరించారు.సింగపూర్‌లో ఉపాధ్యాయులు ప్రతి వారం సమావేశమై సబ్జెక్టుల వారీగా చర్చించుకోవడం, వారి మధ్య సమన్వయం అద్భుతంగా ఉందని టీచర్లు తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకే చాగంటి కోటేశ్వరరావు గారు రూపొందించిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. తాను చదివిన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఫైనల్ పరీక్షలకు ఇన్విజిలేటర్లు ఉండరని, 'ఆనర్ కోడ్' అనే స్వీయ క్రమశిక్షణ పాటిస్తారని, అందుకే ఎవరూ కాపీయింగ్ వంటివి చేయరని ఉదహరించారు. 'తల్లికి చెప్పలేని పని చేయొద్దు' అన్న చాగంటి గారి మాటలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని లోకేశ్ అన్నారు.

వివిధ జిల్లాల ఉపాధ్యాయుల సూచనలు

భీమిలికి చెందిన హెచ్‌ఎం తిరుమల శ్రీదేవి మాట్లాడుతూ.. సింగపూర్‌లో 'వెల్ నెస్ అంబాసిడర్స్', 'మెంటల్ హెల్త్ కౌన్సిలర్'ల నియామకం ద్వారా ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుతున్నారని తెలిపారు. సీనియర్ టీచర్లు జూనియర్లకు మార్గనిర్దేశం చేయడం, పాఠశాల స్థాయిలో 'వెల్ బీయింగ్ కమ్యూనిటీస్', నెలవారీ కాంప్లెక్స్ మీటింగ్‌లు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాపులు, టీచర్ల విజయాలను వేడుకగా జరపడం వంటివి వారిని ప్రోత్సహిస్తున్నాయని వివరించారు.ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ జాన్సన్ దేవరాజ్ మాట్లాడుతూ.. సింగపూర్‌లో విద్యార్థులు 'ప్రైమరీ స్కూల్ లెర్నింగ్ ఎగ్జామినేషన్'లో మంచి మార్కులు సాధిస్తేనే 6వ తరగతిలో సమీపంలోని మంచి పాఠశాలలో సీటు లభిస్తుందని చెప్పారు. ఈ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తే ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల స్థాయిలో నాణ్యత పెరుగుతుందని సూచించారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ, విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోగలరా అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.పల్నాడు జిల్లాకు చెందిన హెడ్ మాస్టర్ మోటా పార్వతి మాట్లాడుతూ.. సింగపూర్‌లో 'ఫ్యూచర్ ఫోకస్ ఎడ్యుకేషన్' అమలులో ఉందని, విద్యార్థులు పాఠశాల నుంచి బయటకు వచ్చేసరికి ఏదో ఒక నైపుణ్యంతో వస్తున్నారని, దీనివల్ల ఉపాధి కోసం ఎదురుచూసే పరిస్థితి లేదని అన్నారు. గుంటూరుకు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గుమ్మడి షీలా మాధురి మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలకు అక్కడ సమ ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 శాతం స్పోర్ట్స్ కోటా క్రీడలకు ప్రోత్సాహకరంగా ఉందని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తమను సింగపూర్ పంపి ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచారని మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతపురం జిల్లా పామిడికి చెందిన ఏపీ మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ.. సింగపూర్‌లో టీచర్లకు ఏటా వంద గంటల ఆన్‌లైన్ శిక్షణ తప్పనిసరి అని, దీనివల్ల ఏఐ వంటి అధునాతన టెక్నాలజీపై వారికి అవగాహన పెరుగుతుందని చెప్పారు. టీచర్లు మూడు నెలల పాటు తమకు ఆసక్తి ఉన్న పరిశ్రమల్లో పనిచేసే అవకాశం కూడా ఉందని, ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. శ్రీకాళహస్తి మండలానికి చెందిన స్కూల్ అసిస్టెంట్ ఎన్. సుబ్రహ్మణ్య శర్మ, అనంతపురం జిల్లా గుత్తికి చెందిన బండి శ్రీనివాసులు మాట్లాడుతూ.. సింగపూర్‌లోని 'ఫర్ ద టీచర్, బై ద టీచర్' విధానం, మెంటరింగ్ పద్ధతుల వల్ల ఉపాధ్యాయులు ఒత్తిడి లేకుండా బోధన చేయగలుగుతున్నారని తెలిపారు.

సూచనలపై ప్రత్యేక యంత్రాంగం: మంత్రి లోకేశ్

ఉపాధ్యాయుల సూచనలను సావధానంగా విన్న మంత్రి లోకేశ్, వారందరూ అద్భుతమైన సలహాలు ఇచ్చారని ప్రశంసించారు. "సింగపూర్ వెళ్లిన ఉపాధ్యాయులు ఇచ్చిన సూచనల అమలుకు ఒక ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసి, సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తాం. అయితే, సంస్కరణలు విద్యార్థి కేంద్రంగా ఉండాలి. సింగపూర్ ఈ స్థాయికి రావడానికి ఐదారు దశాబ్దాలు పట్టింది. మనలో కూడా ఆ కసి, పట్టుదల రావాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'లీప్' యాప్‌ను కేవలం 2 శాతం తల్లిదండ్రులే డౌన్‌లోడ్ చేసుకున్నారు. తమ పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకుంటేనే వ్యవస్థలో మార్పు సాధ్యమవుతుంది" అని లోకేశ్ స్పష్టం చేశారు.

## తెలంగాణకు బంపర్ ఆఫర్! కేంద్ర కేబినెట్‌లోకి ఇద్దరు!? ఓ రెడ్డి.. ఓ బీసీ..!?

(మొదటి పేజీ తరువాయి)

రెండు మంత్రి పదవులు దక్కనున్నాయి.ఒక్కటి ఇస్తే అదే పదివేలు అనుకుంటున్నారంతా. అలాంటిది రెండు ఇవ్వాలనే కచ్చితమైన నిర్ణయానికి వచ్చినట్టుగా ఢిల్లీ పెద్దలు చర్చించుకుంటున్నారు. ఇందులోనూ సామాజిక సమీకరణలకు పెద్దపీట వేయనున్నారు. డీకే అరుణ, ఈటల రాజేందర్‌లకు దాదాపుగా కేబినెట్‌లో బెర్త్ ఖరారైందని తెలుస్తోంది. మొదటి నుంచి వీరిద్దరి పేర్లు ప్రధానంగా చర్చలో ఉన్నాయి. కానీ ఇద్దరికీ ఇవ్వడం కష్టమేననే భావన అందరిలో ఉంది.ఇప్పటికే బండి సంజయ్, కిషన్‌రెడ్డిలకు మంత్రి పదవులున్నాయి. మరో ఇద్దరికి ఇవ్వకున్నా.. ఈటల రాజేందర్‌కు వస్తుందనే ప్రచారం ఉండే. ఆయన బీఆరెస్ పార్టీని వీడిన తరువాత అమిత్ షా అభయం మేరకే బీజేపీలో చేరారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి ఆయన ఎంపీగా గెలిచారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఆయనకు అపార అనుభవం ఉంది. బీసీ ముదిరాజ్ కులానికి చెందిన ఈటల రాజేందర్‌కు మాస్ లీడర్‌గా మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన సతీమణి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో.. ఆ వర్గం నుంచి కూడా ఈటల రాజేందర్‌కు బలమైన మద్దతు లభిస్తోంది.ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్‌కు మంత్రి పదవి ఇస్తే పార్టీని మరింత బలోపేతం దిశగా తీసుకెళ్తాడని, బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడం పక్కా అనే సమాచారం కేంద్రానికి ఎప్పటికప్పుడు చేరవేస్తూనే ఉన్నారు. మోడీ, అమిత్ షాలు కూడా ఈటలకు ప్రామిస్ చేసి ఉన్న నేపథ్యంలో.. సమయం కోసం చూస్తున్నారు. ఇప్పటికే ఆయన్ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని చేయాలనే ఆలోచన చేసింది అధిష్టానం. కానీ ఇక్కడ కిషన్‌రెడ్డి అడ్డు తగిలాడు. మధ్యే మార్గంగా రాంచంద్రారావును తీసుకొచ్చి.. ఆయనకు అధ్యక్ష పగ్గాలు అందించారు. అప్పట్నుంచి పూర్తిగా డిసాప్పాయింటెడ్‌గానే ఉన్నాడు ఈటల. తన పనేదో తాను చేసుకుంటూ పోతున్నాడు. ఎక్కడా వివాదాలు లేవు. పెద్దగా వార్తల్లో లేడు. తన అనుచరగణాన్ని కాపాడుకుంటూ వస్తున్నాడు. పార్టీలో కూడా క్రియాశీలకంగా కనిపించడం లేదు. ఇక్కడి నేతలపై అలకపాన్పెక్కిన ఈటలకు మంత్రి పదవి ఇవ్వడం మూలంగా ఆయన నాయకత్వానికి, పార్టీకి కూడా బూస్టింగ్ ఇచ్చినట్టవుతుందని భావిస్తోంది అధిష్టానం. ఇక డీకే అరుణకు ఇవ్వడం ద్వారా రెడ్డి సామాజికవర్గాన్ని మచ్చిక చేసుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ఆలోచన ఉంది. డీకే అరుణ మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా ఉన్నారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా సేవలందిస్తున్నారు.

## 755 కోట్లతో బంగారు ఉంగరాల పథకం.. తమిళనాడు ప్రభుత్వ నిర్ణయంపై మిశ్రమ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. తమిళ సంస్కృతిలో మేనమామ సారె పెట్టే సంప్రదాయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, 'తైమామన్ తంగ మోదిరం తిట్టం' (మేనమామ బంగారు ఉంగరం పథకం) పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈ పథకం కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ. 755.83 కోట్లు ఖర్చు చేయనుంది. దీని ద్వారా సంవత్సరానికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే దాదాపు 4.42 లక్షల మంది శిశువులు లబ్ధి పొందనున్నారు. ముఖ్యమంత్రి విజయ్ పుట్టినరోజైన జూన్ 22, 2026 నుంచి జన్మించిన పిల్లలందరికీ ఈ పథకం వర్తిస్తుంది. పెరరిజ్ఞర్ అన్నా జయంతి సందర్భంగా సెప్టెంబర్ 15, 2026న ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. పారదర్శకమైన కొనుగోళ్ల కోసం వెంటనే టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని తమిళనాడు మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ (ుచీమీాజ) అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.ఇటీవలి ఎన్నికల్లో అధికార తమిళగ వెట్రి కజగం (ుఎఖ) ఇచ్చిన హామీని నెరవేర్చడంలో భాగంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారు. దీని ద్వారా కుటుంబాలకు అండగా నిలవడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించడం, సాంస్కృతిక సంప్రదాయాలను గౌరవించడం వంటి లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుంది. ఇప్పటికే రాష్ట్రంలో అమలవుతున్న డాక్టర్ ముత్తులక్ష్మి రెడ్డి మెటర్నిటీ బెనిఫిట్ స్కీమ్‌కు ఈ పథకం అదనపు బలాన్ని చేకూర్చనుంది.

నిపుణుల నుంచి భిన్నాభిప్రాయాలు

ఈ పథకంపై ఆరోగ్య రంగ నిపుణులు, ప్రతిపక్షాలతో పాటు అధికార కూటమిలోని మిత్రపక్షం నుంచే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత పెద్ద మొత్తంలో నిధులను ఉంగరాల కోసం ఖర్చు చేయడం కంటే, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపరచడానికి ఉపయోగించాలని పలువురు సూచిస్తున్నారు. ముఖ్యంగా మిత్రపక్షమైన వీసీకే పార్టీ అధినేత, ఎంపీ తోల్. తిరుమావళవన్ ఈ పథకాన్ని పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి విజయ్‌కు విజ్ఞప్తి చేశారు. 'ది హిందూ' కథనం ప్రకారం, రూ.756 కోట్లతో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి వార్డులను ఆధునికీకరించవచ్చని, అవసరమైన సిబ్బందిని నియమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల కొరత, భద్రతా కారణాల వల్లే 44% కుటుంబాలు అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. మందులు కొనుగోలు చేయాల్సిన తమిళనాడు మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ (ుచీమీాజ) ఇప్పుడు బంగారం కొనడం ఎంతవరకు సమంజసమని ఓ ప్రభుత్వ అధికారి ప్రశ్నించారు.అయితే, ఈ పథకాన్ని ప్రజారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ కె. కొలందస్వామి సమర్థించారు. దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగి, ప్రైవేటు రంగంలో అధికంగా ఉన్న సిజేరియన్ల రేటు తగ్గే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం మాత్రం పథకం అమలుకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించి ముందుకు సాగుతోంది. దీంతో ఈ పథకం ఉద్దేశం, ప్రాధాన్యతలపై రాష్ట్రంలో విస్తృత చర్చ జరుగుతోంది.

## రాత వెనుక రహస్యమేమిటి? కలకలం రేపుతున్న ఎక్సైజ్ అధికారి డైరీ

(మొదటి పేజీ తరువాయి)

అనుమానాలకు ఈ డైరీ బలం చేకూరుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.వైరల్ అవుతున్న డైరీలో కల్లు దుకాణాల వారీగా నెలవారీ మామూళ్ల లెక్కలు నమోదు చేసినట్లు కనిపిస్తోంది. కొన్ని చోట్ల గతంలో వసూలు చేసిన మొత్తాలను కొట్టి, వాటి స్థానంలో పెంచిన మొత్తాలు రాసినట్లు ప్రచారం జరుగుతోంది. ఉదాహరణకు ఒక దుకాణం నుంచి గతంలో నెలకు రూ.16 వేలుగా ఉన్న మామూలును రూ.20 వేలకు పెంచినట్లు అందులో నమోదైందని చెబుతున్నారు.డైరీలోని రెండు పేజీల ఆధారంగా ప్రతి నెల సుమారు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు అక్రమ వసూళ్లు జరిగే అవకాశం ఉందని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే, ఈ డైరీ ప్రామాణికతపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు.ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ, అక్రమ కార్యకలాపాలను అరికట్టాల్సిన కొందరు అధికారులు మామూళ్ల వసూళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వైరల్ డైరీపై సమగ్ర విచారణ జరిపి, అందులోని వివరాలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న డైరీ వివరాల ప్రామాణికతపై అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడలేదు. విచారణ అనంతరం మాత్రమే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
జూన్ । శనివారం । 27 । 2026



# కులమత సామరస్యానికి చిరునామా భీంపల్లి గ్రామం







**పీర్ల పండుగలో హిందువులదే ప్రధాన పాత్ర.. మొహరం వేడుకలకు ప్రత్యేక గుర్తింపు**

**చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మాజిద్, గుండం చుట్టూ ఆటపాటలతో మార్మోగే పల్లె**

**బెల్లం పాయసం, మాలిన లడ్డుతో పీర్లకు మాజిద్ లో సమర్పించడం ఆనవాయితీ**

**అలై బలై, మమకారం, సంతోషాన్ని నింపే ఊరు**

**మన దునియా ప్రతినిధి, కమలాపూర్:**

నేటి సమాజంలో కుల, మత విభేదాలు పెరుగుతున్న నేపథ్యంలో కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామం కులమత సామరస్యానికి చిరునామాగా నిలుస్తోంది. "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ సంస్కృతిని ఆచరణలో చూపిస్తూ, గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి జీవిస్తున్నారు.భీంపల్లి అనగానే నాడు, నేడు ప్రతి ఒక్కరికీ గుర్తుకు వచ్చేది పీర్ల పండుగ, మొహరం వేడుకలు. గ్రామంలో ప్రతి సంవత్సరం ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ముఖ్యంగా పీర్ల పండుగ నిర్వహణలో హిందూ సోదరుల భాగస్వామ్యం, సహకారం విశేషంగా ఉండటం ఈ గ్రామ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.మొహరం సందర్భంగా గ్రామంలోని మాజిద్ పరిసరాలు సందడిగా మారిపోతాయి. చిన్న పిల్లల నుంచి ముసలి తాతల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొంటూ, మాజిద్, గుండం చుట్టూ సంప్రదాయ నృత్యాలు, ఆటపాటలతో గ్రామం మొత్తం మార్మోగిపోతుంది. మత భేదాలకు అతీతంగా ప్రతి ఇంటి వారు ఈ వేడుకలను తమ సొంత పండుగగా భావించి పాల్గొనడం భీంపల్లి ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.గ్రామంలో హిందువులు, ముస్లింలు దశాబ్దాలుగా పరస్పర గౌరవాభిమానాలతో జీవనం సాగిస్తున్నారు. దసరా, దీపావళి, శ్రీరామనవమి, పీర్ల పండుగ, రంజాన్ వంటి అన్ని పండుగలను గ్రామస్తులు కలిసి జరుపుకోవడం ఇక్కడి ప్రత్యేకత. ఒక మతానికి చెందిన పండుగను మరో మతానికి చెందిన వారు తమ ఇంటి పండుగలా భావించి పాల్గొనడం గ్రామంలోని సోదరభావాన్ని చాటుతోంది.రంజాన్ సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందుల్లో అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట కూర్చొని భోజనం చేయడం, పండుగ వేళ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడం, హిందూ పండుగల నిర్వహణలో ఇతర మతాల ప్రజలు భాగస్వాములు కావడం గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది.పండుగలకే పరిమితం కాకుండా పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఆపద సమయాల్లోనూ గ్రామస్తులు ఒకరికొకరు అండగా నిలుస్తున్నారు. గ్రామంలో తలెత్తే చిన్నచిన్న వివాదాలను గ్రామ పెద్దల సమక్షంలోనే సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడం వల్ల ప్రశాంత వాతావరణం నెలకొంది."కులాలు, మతాలు వేరైనా... మేమంతా భీంపల్లి బిడ్డలమే" అనే భావనతో జీవిస్తున్న భీంపల్లి ప్రజలు నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కులమత సామరస్యం, సోదరభావం, ఐక్యతకు భీంపల్లి గ్రామం నిలువెత్తు ప్రతీకగా కొనసాగుతోంది.

# మతిభ్రమించి మాట్లాడుతున్న బాల్క సుమన్

**మంత్రిపై విమర్శలు సహించం: రఘునాథ్ రెడ్డి**

**మన దునియా, జూన్ 26,మంచిర్యాల జిల్లా**

మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామిపై అర్థరహిత విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పి. రఘునాథ్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్క సుమన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెద్దపల్లి ఎంపీగా, చెన్నూరు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా పనిచేసిన కాలంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం శూన్యంగా మారాయని, రౌడీయిజం, గుండాయిజం, భూకబ్జాలు పెరిగాయని ఆరోపించారు.చెన్నూరులో విచ్చలవిడిగా ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు దండుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను అవహేళన చేసి పక్కన పెట్టిన చరిత్ర బాల్క సుమన్‌దేనని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం కోలుకోలేని విధంగా దెబ్బతిందని, సింగరేణి సంస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. అధికారం కోల్పోయిన బాధతో సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలని, రైల్వే పట్టాలు కోయాలని ప్రేరేపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి కుట్రలు పన్నడంతోనే పోలీసులు అరెస్టు చేశారని, చట్టం తన పని తాను చేసుకుంటుందని తెలిపారు.మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నారని చెప్పారు. మందమర్రిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ టాస్క్ సంస్థ ద్వారా జర్మనీ సహా విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.సింగరేణి నిధులు సిరిసిల్ల, గజ్వేల్, సిద్ధిపేట ప్రాంతాలకు తరలిపోయినప్పుడు బాల్క సుమన్ ఏం చేశారని ప్రశ్నించారు. యువతను రెచ్చగొట్టి వారిపై కేసులు నమోదై జైలు జీవితాలు గడిపే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. ఆయన మాటలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నేతలు అసహనానికి గురవుతున్నారని, అందుకే విధ్వంసకర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దివంగత కాకా వెంకటస్వామి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ మంత్రి వివేక్ వెంకటస్వామి అవినీతి రహిత పాలన అందిస్తున్నారని, గుండాయిజం, భూకబ్జాలు, ఇసుక దందాలకు అడ్డుకట్ట వేశారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏ మంత్రి ఏ శాఖను నిర్వహిస్తున్నారన్న కనీస అవగాహన కూడా బాల్క సుమన్‌కు లేదని ఎద్దేవా చేశారు. డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రిగా ఉన్నారని, సింగరేణి సంస్థ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిధిలో ఉందనే విషయం కూడా ఆయన మరిచిపోయారని అన్నారు.చెన్నూరు నియోజకవర్గంలో బాల్క సుమన్ రాజకీయ భవిష్యత్తు లేదని, ప్రజాహితమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ఏకైక నాయకుడు మంత్రి వివేక్ వెంకటస్వామి అని కొనియాడారు. గత రెండున్నర సంవత్సరాల్లో రూ.700 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టారని, జవాబుదారీతనంతో పనిచేస్తున్న నాయకుడు తమ మంత్రి మాత్రమేనని రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మందమర్రి పట్టణ అధ్యక్షుడు మంద తిరుమలరెడ్డి, వేణుగోపాల్, పాషా, సంఘీ సంతోష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుండాల శంకర్‌ను పరామర్శించిన భూక్యా జాన్సన్ నాయక్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జూన్;26.**



ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మల్లిక భర్త గుండాల శంకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఈరోజు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా శంకర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం శంకర్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించి, కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ పరామర్శ కార్యక్రమం భూక్యా జాన్సన్ నాయక్ మానవీయ దృక్పథానికి నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం 21 రకాల వ్యాధిగ్రస్తుల పిల్లలకు ఉచిత విద్య అమలు చేయాలి

**తలసేమియా, సికిల్ సెల్ బాధితులకు ప్రత్యేక రక్షణ కల్పించాలి: కాసర్ల శ్రీనివాస్**

**మన దునియా,మంచిర్యాల; జూన్26:**



దివ్యాంగుల హక్కుల చట్టం-2016 మరియు విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ) ప్రకారం గుర్తింపు పొందిన 21 రకాల వైకల్యాలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న 6 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ప్రభుత్వ, ప్రత్యేక మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను తక్షణమే అమలు చేయాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులను కోరారు.శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులు కూడా దివ్యాంగుల హక్కుల చట్టంలో గుర్తింపు పొందిన 21 రకాల వైకల్యాల్లో భాగమేనని తెలిపారు. ఈ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులు ప్రతి నెలా రక్త మార్పిడి చేయించుకుంటూ తీవ్ర శారీరక, మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాంటి పిల్లలకు చట్టబద్ధంగా ఉచిత విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.(ఆర్ పి డబ్ల్యు డి) చట్టంలోని సెక్షన్లు 16, 17, 31 ప్రకారం అర్హులైన పిల్లలకు ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రి అందించాలని, అలాగే విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ) సెక్షన్ 12(1)(సి) ప్రకారం ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రవేశ స్థాయి తరగతుల్లో 25 శాతం సీట్లను ఉచితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి తలసేమియా, సికిల్ సెల్‌తో పాటు 21 రకాల వ్యాధిగ్రస్తులైన పిల్లలకు ఉచిత ప్రవేశాలు కల్పించాలని, ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే గుర్తింపును రద్దు చేయాలని కోరారు.బాధిత చిన్నారులందరికీ విద్యా హక్కు పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు తలసేమియా వెల్ఫేర్ సొసైటీ తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని కాసర్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## ఘనంగా చత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు

**బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ)మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**

**మన దునియా, జూన్ 26,మంచిర్యాల జిల్లా**




చత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు మంచిర్యాల జిల్లా కేంద్రం లో చార్వక ఈ ఎన్ టి ట్రస్టు నందు నిర్వహించారు, చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి మిఠాయి లు ఒకరికి ఒకరు తినిపించుకొని వారి జన్మదిన ఘన నివాళులు అర్పించారు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కొల్హాపూర్ సంస్థానంలో మహా సంఖ్యాకులైన (బహుజనులకు) రిజర్వేషన్స్ ఇచ్చి కొల్హాపూర్ సంస్థానాన్ని సామాజిక సంస్థానంగా మార్చాన్నారు.బుద్ధుడు కబీర్ మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ఆలోచనలను ఆచరణాత్మకంగా చూపిన చత్రపతి సాహు మహారాజ్ అంబేద్కర్ విద్యకు సహకారం అందించడమే కాక ముక్ నాయక్ పత్రికకు అండగా నిలిచారనీ, 1920 మార్చి 22వ తేదీన దక్కన్ అస్పృశ్య సమాజ సమ్మేళన సభలో భవిష్యత్తు అంబేద్కర్ ఆశయాలతోనే ముందుకు సాగుతుందని, వారి సంస్థానంలో ఉద్యోగాలు ఇస్తూ భూములకు పట్టాలిచ్చారన్నారు, గంగారాం కాంబ్లే హోటల్ పెట్టేందుకు ఆర్థిక మద్దతు ఇచ్చి హోటల్ కు వెళ్లి టీ తాగారని, వితంతు వివాహ చట్టం తెచ్చి, కులాంతర వివాహాలు ప్రోత్సహించరన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ గోమాస బ్రహ్మానందం మంచిర్యాల జిల్లా నాయకులు పేట్టెం చంద్రశేఖర్, దుర్గం గంగారాం, కుమ్మరి కృష్ణ చైతన్య, ముల్కల్ల జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# తీగరాజుపల్లిలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటన..

**సంగెం మన దునియా జూన్ 26**



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్యామసుందర్ పరామర్శ..నూతన వధూవరులకు ఆశీస్సులు..వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగరాజు శ్యామసుందర్‌ను ఆయన నివాసంలో పరామర్శించారు. శ్యామసుందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం బత్తుల రజిత--ఐలయ్య దంపతుల కుమారుడు రమేష్ యాదవ్, మనీషా రిసెప్షన్ వేడుకకు హాజరైన చల్లా ధర్మారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం ట్రాక్టర్ పల్టీ ఒకరు మృతి





**పెన్ పహాడ్ మన దునియా జూన్ 26**

పెన్ పహాడ్ మండలం దూపహాడ్ గ్రామానికి చెందిన ఇరువంటి .చంద్రయ్య అనే రైతు పెంట మట్టి తొలుతుండగా ఈ ప్రమాదం జరిగింది.వివరాల్లోకెళ్తే గడ్డిపల్లి గ్రామానికి చెందిన కారింగుల.జానకమ్మ పెంట మట్టి తొలుతుండగా దుపహాడ్లోని ముత్యాలమ్మ చింత మూల మలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టడంతో ట్రక్ ఒక్కసారిగా జానకమ్మపై పడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు.మృతదేహాన్ని జేసీబి సహాయంతో గ్రామ పంచాయితీ సిబ్బంది బయటకు తీయటం జరిగింది. భర్త కారింగుల సోమయ్య భార్య కళ్ళ ముందే మృతి చెందడంతో శోకసంద్రంలో మునిగాడు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ మడి పడిగ.రామ్మూర్తిని ఘటన జరిగిన స్థలానికి చేరుకున్న ఎస్ ఐ గోపీ కృష్ణ పోలీసు బృందం వారు అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.భర్త సోమయ్య ఫిర్యాదు మేరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి విచారణ చేయాలని తెలిపారు .

## ప్రవేట్ విద్యాసంస్థల దోపిడి బంద్ కావాలి

**నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు**

**తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలి**

**విద్యార్థి సంఘాలు డిమాండ్**

**నిజామాబాదు జిల్లా మన దునియా :**

బోధన్ లోని ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల అమ్మకాలు నిర్వహిస్తున్నా వారిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి... విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్.బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బోధన్ లోని పార్టు భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు నవాతే ప్రతాప్ మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు బుక్ డిపో కి సంబంధించిన స్టేషనరీ యూనిఫామ్ అమ్మడం సిగ్గుచేటు ఎందుకంటే విద్యాశాఖ అధికారులు స్కూల్స్ లలో కానీ స్కూల్ యొక్క ప్రాంతంలో గాని బుక్స్ గాని స్టేషనరీ అమ్మద్దు అని చెప్పినప్పటికీ వారి యొక్క మాటలకు పట్టించుకోకుండా యదేచ్చగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బలవంతంగా బుక్స్ పేరుతో అడ్మిషన్ల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని బోధన్ లో కొన్ని పాఠశాలలో సరైన సౌకర్యాలు లేకున్నా ఎంఈఓ గారు కనీసం అటువైపు చూడకుండా నిమ్మకు నీరుతున్నట్టుగా వ్యవహారిస్తున్నారు...ప్రైవేట్ పాఠశాల పేరుతో నోట్ బుక్స్ మరియు అడ్మిషన్ పేరుతో సౌకర్యాలు లేకుండా పాఠశాలలను నడిపిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షాన విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి ఆందోళన కార్యక్రమాలకు వెనకడుగు వేయబోమని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు హెచ్చరిస్తున్నాము... ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డి. నాగరాజు, నాయకులు యన్. బాల్ రాజ్,మావురం శ్రీకాంత్, ప్రశాంత్, కిరణ్, రాజన్న, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు




# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జీవీఆర్ కరాటే అకాడమి

**మన దునియా,హైదరాబాద్,జూన్ 26**




అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ పర్యవేక్షణలో శుక్రవారం కాచిగూడ లోని జీవీఆర్ కరాటే అకాడమీ లో నిర్వహించిన కార్యక్రమంలో కరాటే విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు. కరాటే మాస్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి కరాటే విద్యార్థులైన భార్గవసాయి, ప్రణీత్, నైతిక్ రెడ్డి, సంజన, తన్వి, చిన్మయి ప్రియాలతో కలిసి ఈ రికార్డు చేశారు. 36 సెకండ్లలో 6 మంది విద్యార్థుల తలలపై ఉంచిన 26 యాపిల్స్ను చేతితో బ్రేక్ చేసి రికార్డు సృష్టించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ రికార్డు చేసిన గోపాల్ రెడ్డి తో పాటు విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహాలక్ష్మి రామన్ గౌడ్, కన్నె ఉమా రమేష్ యాదవ్, డాక్టర్ ఎ.కృష్ణారెడ్డి, కోట్ల నిరంజన్ రెడ్డి, కరీమ్, అమృతరెడ్డి, గణ సంతోషిణి రెడ్డి, రాజు, సుధాకర్, అనఘ, షైనీ, ద్వైత తదితరులు పాల్గొని రికార్డు గ్రహీతలు అభినందించి సత్కరించారు. జివిఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి తన అసాధారణ కరాటే నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ.. ఆరుగురు విద్యార్థుల తలపై ఉంచిన 26 ఆపిల్స్‌ను కేవలం 36 సెకన్లలో హ్యాండ్ చాప్స్ ద్వారా బ్రేక్ చేసి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ శ్రీ బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సమాజానికి చైతన్యాన్ని కలిగించే సందేశంతో ఈ ప్రపంచ రికార్డును నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కేవలం 36 సెకన్లలో అత్యంత క్రమశిక్షణ, ఏకాగ్రత, భద్రతా ప్రమాణాలతో ఈ విన్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డిని అభినందించారు. ప్రపంచ రికార్డులు కేవలం ప్రతిభను ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని అందించేలా ఉండాలని, ఆ దిశగా డాక్టర్ గోపాల్ రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే ఈ రికార్డులో పాల్గొన్న భార్గవ సాయి, ప్రణీత్, నైతిక్ రెడ్డి, సంజన, తన్వి, చిన్మయి ప్రియ లను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి ధైర్యం, విశ్వాసం, క్రమశిక్షణ ఈ ప్రపంచ రికార్డు విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి, పాల్గొన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు జివిఆర్ కరాటే అకాడమీ బృందానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ప్రపంచ రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, మాజీ కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, వివేక్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎ. కృష్ణా రెడ్డి, నేతాజీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ కోట్ల నిరంజన్ రెడ్డి, జివిఆర్ కరాటే అకాడమీ బ్లాక్ బెల్ట్స్ కరీమ్, అమృత రెడ్డి, గణ సంతోషిణి రెడ్డి, రాజు, సుధాకర్, అనఘ, షైనీ, ద్వైతతో పాటు అకాడమీ విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి మరియు విద్యార్థులను అభినందించారు. ఈ ప్రపంచ రికార్డు ద్వారా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని జివిఆర్ కరాటే అకాడమీ పిలుపునిచ్చింది.

# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి బంద్ కావాలి

**నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు.**

**విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఉధృతం చేస్తాం .**

**తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలి .**

**మన దునియా,సూర్యాపేట:జూన్ 26**



జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల దగ్గర నుండి వివిధ రకాల ఫీజుల పేరుతో లక్షల రూపాయలు దోపిడీకి పాల్పడుతున్న కూడా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఫీజుల దందా బందు అయ్యేంతవరకు ఎన్నినిర్బంధాలు వచ్చిన పోరాటాలను ఉధృతం చేస్తాం అని , ఎస్ఎఫ్ఐ, పీ. ఎస్. యు. జనసేవా సమితి, పి.డి.ఎస్.యు, పి.డిఎస్.యు, బీసీ విద్యార్థి సంఘాలు నేతలు ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. జిల్లాలోని ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు విద్యాసంవత్సరం ప్రారంభం నాటి నుండి ప్రభుత్వ నిబంధనలను, గవర్నమెంట్ ఆర్డర్స్ ను తుంగలో తొక్కి యదేచ్చగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు వారి ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఏ ఒక్క పాఠశాల కూడా ప్రభుత్వ నిబంధనలను అమలు చేయడం లేదు. అనుమతులు లేకుండా వసతిగృహాలు నడపడం, పాఠశాలల్లో దుకాణాలు తెరిచి పాఠ్యపుస్తకాలు బెల్టు, షూ, యూనిఫామ్ తదితర వస్తువులను అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. పలు పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుంది. పలు పాఠశాలలు అద్దె భవనాల్లో తరగతులు నిర్వహిస్తూ కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, టాయిలెట్స్, ల్యాబ్స్, లైబ్రరీ, ఆట స్థలాలు లేవు. పలు పాఠశాలల్లో ఫిట్నెస్ లేని బస్సులలో పాఠశాలకు తరలిస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పాఠశాలల్లో ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సేఫ్టీ లేదు. ఎదేచ్ఛగా ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు నిబంధనలు అధిగమించిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తూ ఆ పాఠశాలలకు కొమ్ము కాస్తున్నాయి. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య తీరుపై కలెక్టర్, పై అధికారులు స్పందించాలన్నారు. లేనియెడల పోరాటాలను ఉధృతం చేస్తామని సంఘాలు హెచ్చరించాయి.

**అక్రమ కేసులతో ఉద్యమాలను ఆపలేరు ...**

జిల్లా కేంద్రంలోని త్రివేణి పాఠశాల అక్రమాలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయటం హేయమైన చర్య అన్నారు. ఆ పాఠశాలలో ఇదేచ్ఛగా అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోని సందర్భంలో పాఠశాల ముందు ఆ సంస్థ అవినీతిపై ప్రశ్నిస్తూ శాంతియు తంగా ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై యాజమాన్యం ప్రోత్భలంతో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు పాఠశాల సిబ్బంది దుర్భాషలాడుతూ భౌతిక దాడికి ఉసిగొల్పడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం. భౌతిక దాడులకు, అక్రమ కేసులకు భయపడేది లేదు అని ప్రజాస్వామ్యబద్ధంగా విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటాలను కొనసాగిస్తామ. విద్యార్థి సంఘ నాయకులపై త్రివేణి పాఠశాల యాజమా న్యం అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు. అనుమతి లేకుండా వసతి గృహం నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం సరైంది కాదన్నారు. త్రివేణి పాఠశాలలో అక్రమంగా నిల్వ ఉన్న పాఠ్యపుస్తకాలను అధికారులు స్వాధీన పరుచుకోవాలని వారు కోరారు . ప్రభుత్వం నిబంధనలను ధిక్కరించిన త్రివేణి యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత,నాణ్యమైన విద్య అందేంతవరకు విద్యార్థుల ను ఐక్యపరిచి ఉద్యమాలను చేపడతామన్నారు. ఆ పాఠశాల యజమాన్యం అక్రమంగా పుస్తకాలను విక్రయించి,దండుకున్న ఫీజులను విద్యార్థుల తల్లిదండ్రులకు వాపస్ ఇవ్వాలన్నారు. త్రివేణి పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై చట్టబద్ధం గా పై అధికారుల దృష్టికి తీసుకుపోయి ఆ పాఠశా ల గుర్తింపు రద్దు అయ్యేంతవరకు కార్యచరణ రూపొందిస్తాము.

ఉద్యమాభినందనలతో..

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు, జనసేవ సమితి అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్, పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పోలోజు మహేష్.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# రాంగ్ రూట్ నిర్లక్ష్యం.. ముగ్గురి కుటుంబాల్లో విషాదం

**గచ్చిబౌలి AMB ఫ్లైఓవర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం -- ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమం**

**హైదరాబాద్,జూన్ 26 :**



హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఏ ఏఎం బి ఫ్లైఓవర్‌పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరి ప్రాణాలను బలిగొంది. రాంగ్ రూట్‌లో వస్తున్న స్కూటీని ఎదురుగా వస్తున్న బుల్లెట్ బైక్ ఢీకొట్టడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.

**ఘటన ఎలా జరిగింది?**

సమాచారం ప్రకారం, స్కూటీపై రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న శ్రీకాంత్ మరియు విఠల్ అనే ఇద్దరు వ్యక్తులను ఎదురుగా వస్తున్న బుల్లెట్ బైక్ బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావం తీవ్రంగా ఉండటంతో స్కూటీపై ఉన్న ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. బుల్లెట్ బైక్ నడుపుతున్న వినోద్ తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలించగా, ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

**స్థానికుల ఆగ్రహం**

ఈ ప్రమాదం అనంతరం స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఏఎం బి ఫ్లైఓవర్‌పై తరచూ వాహనాలు రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్నా, సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సమయానికి తనిఖీలు నిర్వహించి, రాంగ్ రూట్ ప్రయాణాలను అరికట్టివుంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని వారు పేర్కొన్నారు.

**పోలీసుల దర్యాప్తు**

ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సీసీటీవీ దృశ్యాలను సేకరిస్తున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను వెలికితీసేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

**రాంగ్ రూట్ ప్రయాణం -- ప్రాణాంతక నిర్లక్ష్యం**

నగరంలో రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, కీలక ప్రాంతాల్లో మరింత నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగులుస్తోందని ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది.

# గంజాయికి దూరం - చట్టానికి దగ్గర









**పసర 163 వ జాతీయ రహదారిపై రేండు వందల యువతతో భారీ ర్యాలీ**

**ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి**

**మత్తు మాదక ద్రవ్యాలపై పసరలో ఎస్.ఐ. తాజుద్దీన్ ఘాటు హెచ్చరిక**

**మన దునియా,గోవిందరావుపేట:జూన్ 26**

ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాలతో, డి.ఎస్పి. రవీందర్ సూచనలతో, పసర సీ.ఐ. పత్తిపాక దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా గంజాయి జోలికి వెళ్తే జైలే గతి. రోడ్డుపై నిర్లక్ష్యం వహిస్తే కేసే బహుమతి. పసర ఎస్ఐ తాజుద్దీన్ సీరియస్ ఘాటుగా హెచ్చరించారు.పసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మేడారం రామాలయం సర్కిల్ పరిధిలో నుంచిపసరపసర చౌరస్తా 163 జాతీయ రహదారిపై 200 యువతతో భారీ ర్యాలీ నిర్వహించారు.,యువత చెడుదారులకు వెళ్లకుండా, అవగాహన కల్పిస్తూ, యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ యువతతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చౌరస్తాలో ఎస్.ఐ. చేశారు. గంజాయి, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు దద్దరిల్లింది. 163వ జాతీయ రహదారిపై యువతతో భారీ ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాలపై సమరం ప్రకటించారు.

“యువతే దేశ భవిష్యత్తు, మత్తుకు బానిసై బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు” అని ఎస్.ఐ. తాజుద్దీన్ ఘాటుగా హితవు పలికారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాలు, వినియోగం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రోడ్డు భద్రతపై ఉక్కుపాదం రోడ్డు ప్రమాదాల నివారణపై కూడా ఎస్ ఐ. కీలక ఆదేశాలు జారీ చేశారు.

మండలంలోట్రాక్టర్లకు యజమానులకు చివరి హెచ్చరిక మండలంలోని ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి. ట్రాలీలకు రేడియం స్టిక్కర్లు లేకపోతే సీజ్ చేస్తాం. “ఈరోజుతో లాస్ట్ హెచ్చరిక. రికమండేషన్ లేదు, ప్రజల ప్రాణాలే ముఖ్యం” అని స్పష్టం చేశారు.

పశువుల యజమానులకు షాక్:

163 జాతీయ రహదారిపై ఆవులు, గేదెలు కనిపిస్తే నేరుగా గోశాలకు తరలిస్తాం. రోడ్డుపై పశువుల కారణంగా ప్రమాదం జరిగి ప్రాణం పోతే యజమానులపై క్రిమినల్ కేసులు తప్పవు.

మైనర్లకు నో ఎంట్రీ:

మైనర్ల చేతికి బైకులు, కార్లు ఇవ్వడం నేరం. వారు యాక్సిడెంట్ చేస్తే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు ఉంటాయి.రాత్రి పూట జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ట్రాక్టర్, ఆటోకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి అని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

ప్రజల సహకారం తప్పనిసరి గ్రామస్తులు, యువత పోలీసులకు సహకరించి నేర రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఎస్.ఐ. పిలుపునిచ్చారు. అనుమానాస్పద వ్యక్తులు, గంజాయి విక్రయాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు తెలపాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, ఎర్రయ్య, ఏఎస్ఐ, కాంతారావు, పోలీస్ సిబ్బంది, పసర 200 మంది యువత భారీగా ర్యాలీలో పాల్గొన్నారు.

## డి అడిక్షన్ సెంటర్ నందు బాధితులకు పండ్లు, క్రీడా సామాగ్రి అందించిన పోలీసులు, డాక్టర్స్.

**హాజరైన రాష్ట్ర ఈగల్ పోలీస్ సిబ్బంది.**

**మత్తు రహిత సమాజమే లక్ష్యం: డీఎస్పీ ప్రసన్నకుమార్**



**మన దునియా ప్రతినిధి**

సూర్యాపేట జిల్లాను మత్తు రహితంగా మార్చడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ కేంద్రాన్ని పట్టణ సీఐ వెంకట్‌తో కలిసి ఆయన సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న నలుగురు బాధితులను పరామర్శించి, వారికి పండ్లు పంపిణీ చేశారు. మత్తు అలవాట్ల నుంచి ఉపశమనం పొందేందుకు వీలుగా క్యారమ్స్, చెస్ వంటి ఇండోర్ గేమ్స్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణాపై యుద్ధం ప్రకటించామని, పాత నేరస్థులపై నిరంతర నిఘా ఉంచామన్నారు. మద్యం తాగిన వారిని గుర్తించినట్లే, గంజాయి సేవించిన వారిని పట్టుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కిట్లను అందించిందని డీఎస్పీ అన్నారు. వ్యసనాల బారిన పడిన యువతను మార్చడానికి డీ–అడిక్షన్ కేంద్రం ఎంతో దోహదపడుతుందని, బాధితులు స్వచ్ఛందంగా చేరవచ్చని సూచించారు. మత్తు పదార్థాల సమాచారం కోసం ప్రజలు డయల్ 100, 112 లేదా 1908 టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం నందు రాష్ట్ర ఈగల్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది, డాక్టర్స్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఉన్నారు.

## అయోధ్య రామమందిరంలో ఇంటిదొంగలు: కానుకలు కడుపారా మెక్కేశారు.. !!

**మన దునియా,ఉత్తరప్రదేశ్:జాన్ 26**

అయోధ్య రామమందిర నిర్మాణాన్ని పర్యవేక్షించిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో తీవ్ర కలకలం రేగింది. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, మరో సభ్యుడు అనిల్ మిశ్రా తమ తమ పదవులకు రాజీనామా చేశారు.ఆలయానికి వచ్చే చందాలు, కానుకలను చోరీ చేయడం, వాటిని దారిమళ్లించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్నాయి. ఈ ఊహించని రాజీనామాలతో అయోధ్య రామమందిర వ్యవహారం సరికొత్త మలుపు తిరిగింది.రామ మందిరం విరాళాల చోరీకి సంబంధించిన అంశంలో గత కొంతకాలంగా తీవ్ర చర్చ నడుస్తోంది. దీనిపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం నిష్పక్షపాతంగా లోతైన విచారణ జరిపించింది. సిట్ సమర్పించిన నివేదిక ఆధారంగా పోలీసులు అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ పరిణామంతో చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలపై ఒత్తిడి పెరిగింది. దీంతో చివరకు వారు తమ పదవులను వదులుకోవాల్సి వచ్చింది.రామమందిర నిధుల దుర్వినియోగం, దారిమళ్లింపు వ్యవహారంలో పోలీసులు శరవేగంగా చర్యలు చేపట్టారు. సిట సేకరించిన ప్రాథమిక సాక్ష్యాధారాల ప్రకారం, ఈ లూటీతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఎనిమిది మంది నిందితులను గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు తీవ్రత దృష్ట్యా నేడు నిందితులను కోర్టు ముందు ప్రవేశపెట్టేందుకు పోలీసులు అన్ని రకాల ఏర్పాట్లు ముమ్మరం చేశారు. మొహర్రం పండుగ పురస్కరించుకుని కోర్టులకు సెలవు కావడం వల్ల మరో 24 గంటల్లోగా న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది హిందూ భక్తులు అయోధ్య రామయ్యను ఎంతగానో విశ్వసిస్తూ భారీగా విరాళాలు సమర్పిస్తుంటారు. ఈ పవిత్రమైన ఆలయ నిధులను కొందరు అక్రమంగా దారిమళ్లించారనే వార్త వారి మనోభావాలను తీవ్రంగా గాయపరిచింది. ట్రస్ట్‌లో అత్యున్నత, బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్న చంపత్ రాయ్ వంటి వారు పదవుల నుంచి తప్పుకోవడం ఆలయ నిర్వహణ తీరుపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ట్రస్ట్ పట్ల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం ఇప్పుడు సవాలుగా మారింది.గతంలో కూడా రామమందిర భూముల కొనుగోలు వ్యవహారాల్లో దేశవ్యాప్తంగా కొన్ని అసత్య ప్రచారాలు, ఆరోపణలు వచ్చినప్పటికీ, ఈసారి కానుకల దొంగతనం వ్యవహారం నేరుగా ట్రస్ట్ ఉన్నతాధికారుల ఇమేజ్‌ను దెబ్బతీసింది. దీంతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంతో పాటు కేంద్ర హోంశాఖ కూడా ఈ విచారణ ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తోంది. దర్యాప్తును చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకే ఉన్నతాధికారుల చేత రాజీనామాలు చేయించినట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేకత వ్యతిరేకత దినోత్సవం సందర్భంగా పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన నిర్వహించారు.





**మన దునియా: ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని డ్రగ్స్ గంజాయి కి దూరంగా ఉండాలని హెచ్వైచ్ఓ. సతీష్. మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ అదేశానుసారం కమ్మర్పల్లి ఆశ కొత్తూర్ ఎక్స్ రోడ్డు రోడ్డు దగ్గర అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రజలు మారక ద్రవ్యాలు దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆయన అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వారు ఏడుగురికి పోస్టింగ్

**ఏడుగురు వీఆర్ కు బదిలీ**

**జిల్లాలో తొలిసారి ఎస్ హెచ్ లుగా**

**మహిళా ఎస్ఐలకు అవకాశం**

**నిజామాబాద్ జిల్లా**

**మన దునియా: ప్రతినిధి:**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ (బాసర జోన్ 2) పరధిలో పనిచేస్తున్న ఎస్ఐ లను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 14 మందిని బదిలీ చేయగా అందులో 7 గురు కొత్త ఎస్ఐలకు పోస్టింగ్ లు ఇవ్వగా, 7 గురిని వీఆర్ కు పంపుతున్న ఉత్తర్వులు వెలువడ్డాయి. నిజామాబాద్ వీఆర్ లో ఉన్న కొత్త ఎస్ఐలలీ సిరికొండ ఎస్ హెచ్ ఓ గా మామిడిపల్లి కళ్యాణిని నియమించగా, మోపాల్ ఎస్ హెచ్ ఓగా సి హెచ్ సుస్మితను, మెండోరా ఎస్ హెచ్ ఓగా జాదవ్ సుహాసిని నియమించారు. వీఆర్ లో ఉన్న పడాలా రాజేశ్వర్ ను ఏర్గట్లకు, కలమడుగు కిరణ్ పాల్ లను మూడవ టౌన్ రెండవ ఎస్ఐగా, కావల్ల శైలెంధర్ ను బాల్కొండ ఎస్ హెచ్ ఓగా, ముత్యాల రామును ఎడపల్లి ఎస్ హెచ్ ఓగా నియమించారు. సిరికింద ఎస్ హెచ్ ఓ రామును, మోపాల్ ఎస్ హెచ్ ఓ యాదగిరి, ఎడపల్లి ఎస్ హెచ్ ఓ వంశీ క్రిష్ణ, మోండోరా ఎస్ హెచ్ ఓ యాసర్ ఆరాఫత్ ను, ఏర్గట్ల ఎస్ హెచ్ ఓ బి. రాములను నిజామాబాద్ వీఆర్ కు బదిలీ చేయగా, బాల్కొండ ఎస్ హెచ్ఐ నరేష్, మోర్తాడ్ ఎస్ హెచ్ ఓ.విక్రం లను ఆదిలాబాద్ వీఆర్ లకు అటాచ్ చేశారు.




# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహణ.





**మన దునియా,భూపాలపల్లి జిల్లా:జూన్ 26**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్‌తో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గణేష్ చౌక్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి, "డ్రగ్స్, గంజాయి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు. అలాగే డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పించే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును, కుటుంబాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ, డ్రగ్స్ రవాణా, విక్రయాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటూ నిరంతరం నిఘా కొనసాగిస్తోందన్నారు. అయితే కేవలం పోలీసుల చర్యలతోనే కాకుండా ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహా సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే డ్రగ్స్ రహిత



సమాజం సాధ్యమవుతుందన్నారు. అనుమానాస్పద డ్రగ్స్ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అలాగే తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్‌కు బానిసైన వారి పునరావాసం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. డ్రగ్స్ అలవాటు ఉన్నవారు భయపడకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రీహాబిలిటేషన్ సెంటర్లలో చికిత్స పొందాలని సూచించారు. స్వయంగా పోలీసులను సంప్రదించి చికిత్సకు సిద్ధమయ్యే వారికి పునరావాసం కల్పించడంతో పాటు, చట్టపరమైన నిబంధనల మేరకు వారికి సంబంధించిన కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన వారిని నేరస్థులుగా కాకుండా సమాజంలో తిరిగి మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే పోలీస్ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు కూడా అలాంటి వారిని రీహాబిలిటేషన్ సెంటర్లకు తీసుకువెళ్లి చికిత్స అందేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి : పోలీస్ కమీషనర్ వెల్లడి







**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు ల ఆధ్వర్యంలో 2 కే రన్ కార్యక్రమం నిర్వహణ**

**సే నో టు డ్రగ్స్ సే ఇస్ టు లైఫ్ అని పిలుపునిచ్చారు**

**వివిధ పాఠశాలల నుండి 3000 మంది విద్యార్థినీ విద్యార్థులు , ప్రజలు పాల్గొన్నారు**

**నిజామాబాదు జిల్లా మన దునియా : ప్రతినిధి:**

నిజామాబాదు జిల్లా నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల నుండి. పాత కలెక్టరేట్ వరకు ర్యాలీగా నిర్వహించిన సిపి సాయి చైతన్య....డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని , యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం అందరి బాధ్యత అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ .సాయిచైతన్య, అన్నారు.నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ మరియు ఐఎంఏ డాక్టర్స్ సహకారంతో డ్రగ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించిన 2కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిధి మాట్లాడుతూ , వేదికపై ఉన్న నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు , ఐఎంఏ ప్రతినిధులు , కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీసు అధికారులు , సభ్యులకు అభినందనలు తెలిపారు.చిన్న చిన్న మంచి అలవాట్లతోనే సమాజంలో పెద్ద మార్పు తీసుకురావచ్చని అన్నారు. డ్రగ్స్ సమస్య కొత్తది కాదని , దేశాన్ని బలహీనపర్చేందుకు శత్రు దేశాలు యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ వ్యాప్తిని ప్రోత్సహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశ బలం యువతేనని , వారిని మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చే కుట్రలను ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని , సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు వెచ్చిస్తున్నాయని , ఈ సమస్య లేకుంటే ఆ నిధులను విద్య వంటి అభివృద్ధి రంగాలకు వినియోగించే అవకాశం ఉండేదని చెప్పారు. రానున్న రెండు నుంచి మూడు నెలల పాటు జిల్లాలోని అన్ని పాఠశాలలు , ఇంటర్మీడియట్ కళాశాలలు , ప్రొఫెషనల్ కళాశాలల్లో విస్తృత స్థాయిలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ "సే నో టూ డ్రగ్స్ -- సే ఎస్ టూ లైఫ్ అనే సందేశాన్ని సమాజంలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకుని కృషి చేయాలని పోలీస్ కమీషనర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ కవిత రెడ్డి మాట్లాడుతూ , రాష్ట్ర ముఖ్యమంత్రి డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. పోలీస్ శాఖలో ఈగల్ ఈగాలే బృందం డ్రగ్స్ నియంత్రణ కోసం నిరంతరం పనిచేస్తోందని చెప్పారు. అనంతరం సంతోష్ కుమార్ విద్యార్థులు, యువతతో కలిసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ ప్రతిజ్ఞ చేయించారు.డ్రగ్స్ నియంత్రణ కోసము పోలీస్ కళాబృందం చేసిన నాటిక విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది. 2కె రన్ కార్యక్రమము పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించిన అనంతరం జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి ప్రారంభమై – రైల్వే కమాన్ – పోలీస్ పరేడ్ గ్రౌండ్ – ఎన్టీఆర్ చౌరస్తా – ఆర్ అండ్ బి ఆఫీస్ – రైల్వే స్టేషన్ – జిల్లా ఫైర్ స్టేషన్ – పాత కలెక్టరేట్ గ్రౌండ్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ , జిల్లా ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ ఐశ్వర్య , ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ విశాల్ , నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ మెంబర్లు దర్శన్ సింగ్ , శిరీష్ కుమార్ , హితేన్ బిమాని , రజనీకాంత్ , శ్రీనివాస్ రెడ్డి , డి వై ఎస్ ఓ పవన్ కుమార్ , ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ , సీఐలు , ఎస్. ఐ లు పోలీసు సిబ్బంది , పోలీస్ కళాబృందం , నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు , మెడికల్ కాలేజ్ విద్యార్థులు , ఎన్సిసి క్యాండిడేట్స్ వివిధ కళాశాల పాఠశాలల విద్యార్థులు , ప్రతినిధులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# తొలి టీ20లో భారత్‌కు భంగపాటు..

# చరిత్ర సృష్టించిన ఐర్లాండ్

**భారత్‌పై తొలిసారి విజయం సాధించిన ఐర్లాండ్**

**తొలి టీ20లో 34 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి**

**అభిషేక్ శర్మ మెరుపు హాఫ్ సెంచరీ వృథా.. కుప్పకూలిన మిడిలార్డర్**

**కీలక ఆటగాళ్లు లేకుండానే భారత్‌ను మట్టికరిపించిన ఐరిష్ జట్టు**



ప్రపంచ ఛాంపియన్ హోదాలో, వరుస విజయాలతో ఉన్న టీమిండియాకు పసికూన ఐర్లాండ్ భారీ షాకిచ్చింది. బెల్‌ఫాస్ట్‌లో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని భారత జట్టుపై 34 పరుగుల తేడాతో ఐర్లాండ్ చారిత్రక విజయం సాధించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి గెలుపు కావడం గమనార్హం. ఐదుగురు కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా దూరమైనప్పటికీ, ఐరిష్ జట్టు అసాధారణ ప్రదర్శనతో అగ్రశ్రేణి భారత్‌ను మట్టికరిపించి చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఐర్లాండ్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. బెల్‌ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్, ఆదిలోనే వికెట్లు కోల్పోయినా కెప్టెన్ లోర్కాన్ టకర్ (36 బంతుల్లో 50), గారెత్ డెలానీ (32 బంతుల్లో 49) అద్భుతమైన ఇన్నింగ్స్‌లతో జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ కీలక భాగస్వామ్యం నెలకొల్పడంతో ఐర్లాండ్ కోలుకుంది. చివర్లో జార్జ్ డాక్రెల్ (10 బంతుల్లో 19) మెరుపులతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగుల పోరాడే స్కోరు సాధించింది. భారత బౌలర్లలో హర్షిత్ రాణా 3 వికెట్లతో ఆకట్టుకోగా, అర్ష్‌దీప్ సింగ్ 2 వికెట్లు తీశాడు. అయితే, ప్రసిద్ధ్ కృష్ణ 4 ఓవర్లలో 57 పరుగులు ఇవ్వడం భారత్‌కు ప్రతికూలంగా మారింది. 183 పరుగుల లక్ష్యఛేదనలో, యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (20 బంతుల్లో 50; 7 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత్‌కు మెరుపు ఆరంభాన్నిచ్చాడు. దీంతో భారత్ సునాయాసంగా గెలుస్తుందనిపించింది. కానీ, అభిషేక్ ఔటైన తర్వాత భారత బ్యాటింగ్ ఆర్డర్ పేకమేడలా కుప్పకూలింది. సంజూ శాంసన్ (5), ఇషాన్ కిషన్ (1), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (3) దారుణంగా విఫలమయ్యారు. తిలక్ వర్మ (19), శివమ్ దూబే (25) కాసేపు పోరాడినా ఫలితం లేకపోయింది. ఐర్లాండ్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచారు. మాట్ హెులార్డ్, మాథ్యూ హంఫ్రీస్ చెరో 3 వికెట్లు పడగొట్టి భారత పతనాన్ని శాసించారు. దీంతో భారత జట్టు 18.5 ఓవర్లలో 148 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

# 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి అశ్విన్ కీలక సూచనలు!

**అంతర్జాతీయ అరంగేట్రానికి సిద్ధమైన వైభవ్ సూర్యవంశీ**

**ఆటను ఆస్వాదించాలే తప్ప ఒత్తిడి తీసుకోవద్దన్న అశ్విన్**

**భవిష్యత్తులో ఒత్తిడి తప్పదని హెచ్చరిక**

**వైభవ్ ప్రత్యేక ప్రతిభావంతుడని ప్రశంస**

**బౌలర్లకు తగ్గట్టు ఆట మార్చుకోవడం అతని ప్రత్యేకతన్న అశ్విన్**

**ఇటీవల లిస్ట్-ఏలో 11 బంతుల్లోనే హాఫ్‌సెంచరీ**

అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రానికి సిద్ధమైన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక సూచనలు చేశాడు. ఈ వయసులో ఒత్తిడి గురించి ఆలోచించకుండా ఆటను పూర్తిగా ఆస్వాదించాలని సూచించాడు. బీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ మాట్లాడుతూ.. "వైభవ్ ఇప్పుడు 15 ఏళ్ల కుర్రాడు. తన ఊరిలో గల్లీ క్రికెట్ ఆడినట్లే ఈ ఆటను కూడా ఎంజాయ్ చేయాలి. భవిష్యత్తులో ఒత్తిడి తప్పదు. ఓ దశలో క్రికెట్ వృత్తిగా మారుతుంది. కానీ ప్రస్తుతం మాత్రం ఎలాంటి భారం లేకుండా ఆడుతూ ప్రేక్షకులను అలరించాలి" అని అన్నాడు. వైభవ్ అసాధారణ ప్రతిభ కలిగిన ఆటగాడని అశ్విన్ ప్రశంసించాడు. "ప్రత్యేకమైన ఆటగాళ్లను చూసిన వెంటనే గుర్తించవచ్చు. వైభవ్‌లో నాకు అదే కనిపించింది. అతని బ్యాటింగ్ మాత్రమే కాదు.. అనుభవజ్ఞులైన బౌలర్లకు అనుగుణంగా తన ఆటను మార్చుకునే తీరు కూడా ఆకట్టుకుంది" అని చెప్పాడు. ఇటీవల ఇండియా-ఏ తరపున ట్రై నేషన్ సిరీస్ ఫైనల్లో శ్రీలంక-ఏపై వైభవ్ కేవలం 11 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన హాఫ్‌సెంచరీ రికార్డు నెలకొల్పాడు. 29 బంతుల్లో 94 పరుగులు చేసి జట్టుకు టైటిల్ అందించాడు. ఇప్పటికే ఐపీఎల్‌లో అత్యంత పిన్న వయసులో ఆరెంజ్ క్యాప్ గెలవడం, వేగంగా వెయ్యి పరుగులు పూర్తి చేయడం, టీ20ల్లో అత్యంత పిన్న వయసులో సెంచరీ నమోదు చేయడం వంటి పలు రికార్డులు అతని పేరిట ఉన్నాయి.




## ఒకసారి మోసపోయా, మళ్లీ కాదు: గ్రెగ్ చాపెల్‌తో నాటి వివాదంపై గంగూలీ వ్యాఖ్యలు



**గ్రెగ్ చాపెల్‌తో విభేదాలపై మళ్లీ స్పందించిన సౌరవ్ గంగూలీ**

**వివాదం తర్వాత చాపెల్ రెండుసార్లు తనను సంప్రదించాడని వెల్లడి**

**ఒకసారి మోసపోయాను, రెండోసారి కాదని స్పష్టం చేసిన దాదా**

**కేకేఆర్ కోచ్‌గా వస్తానని చాపెల్ కోరినా పట్టించుకోలేదని వ్యాఖ్య**

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్‌తో గతంలో ఉన్న విభేదాలపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం వారిద్దరి మధ్య తలెత్తిన వివాదం తర్వాత కూడా చాపెల్ తనను రెండుసార్లు సంప్రదించాడని, అయితే తాను స్పందించలేదని గంగూలీ వెల్లడించాడు. "నేను ఒకసారి మూర్ఖుడిని కావచ్చు, కానీ రెండోసారి కాదు" అని వ్యాఖ్యానించాడు. ఇటీవల ఓ స్పోర్ట్స్ జర్నలిస్టుతో నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో గంగూలీ మాట్లాడుతూ, ఈ ఏడాది ఆరంభంలో, జైలులో ఉన్న పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు మద్దతుగా ఒక పిటిషన్‌పై సంతకం చేయాలని చాపెల్ తనను కోరాడని, అయితే తాను దానికి స్పందించలేదని చెప్పాడు. అలాగే 2011లో తాను ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కెప్టెన్‌గా ఉన్న సమయంలో, ఆ జట్టుకు తాను కోచ్‌గా వస్తానని చాపెల్ ఈమెయిల్ పంపాడని గంగూలీ గుర్తుచేసుకున్నారు. ఆ ప్రతిపాదన చూసి ఆశ్చర్యపోయానని, కానీ దానిని ఏమాత్రం పట్టించుకోలేదని స్పష్టం చేశారు. భారత క్రికెట్ చరిత్రలో గంగూలీ-చాపెల్ వివాదం ఒక వివాదాస్పద ఘట్టం. 2005లో గంగూలీ సిఫార్సుతోనే చాపెల్ భారత జట్టు ప్రధాన కోచ్‌గా నియమితుడయ్యాడు. అయితే కొద్ది కాలంలోనే వారి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. గంగూలీని కెప్టెన్సీ నుంచి తప్పించాలని చాపెల్ బీసీసీఐకి లేఖ రాసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత గంగూలీ జట్టులో స్థానం కోల్పోయినప్పటికీ అద్భుతంగా పునరాగమనం చేశాడు. 2007 వన్డే ప్రపంచకప్‌లో భారత్ జట్టు వైఫల్యం తర్వాత చాపెల్ తన పదవి నుంచి తప్పుకున్నాడు.

## ఇంగ్లండ్ పర్యటనకు యువత, అనుభవంతో కూడిన జట్టు : రవిశాస్త్రి

**టీ20 జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్, తిలక్ వర్మ వైస్ కెప్టెన్**

**కొత్త జట్టుపై మాజీ కోచ్ రవిశాస్త్రి, గవాస్కర్ ప్రశంసలు**

**వన్డే జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, బుమ్రా పునరాగమనం**

**అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ వంటి యువ ఆటగాళ్లపై ఆసక్తి**

ఇంగ్లండ్‌తో జరగనున్న వైట్-బాల్ సిరీస్ కోసం ప్రకటించిన భారత జట్టు యువత, అనుభవం కలబోతతో ఆదర్శవంతంగా ఉందని టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి విశ్వాసం వ్యక్తం చేశాడు. సవాలుతో కూడిన ఇంగ్లీష్ పరిస్థితుల్లో రాణించే సత్తా ఈ జట్టుకు ఉందని ధీమాగా చెప్పాడు. త్వరలో జరగనున్న ఈ పర్యటన నేపథ్యంలో, టీ20 జట్టుకు నాయకత్వం వహిస్తున్న శ్రేయస్ అయ్యర్‌పై శాస్త్రి ప్రశంసలు కురిపించాడు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌తో మాట్లాడుతూ, "ఈ కొత్త భారత జట్టులో యువత, అనుభవం అద్భుతంగా మేళవించాయి. టీ20 క్రికెట్‌లో శ్రేయస్ అయ్యర్ బలమైన ఆటగాడు. అతనికి కెప్టెన్సీ ఇవ్వడం నాకు ఆనందంగా ఉంది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, రవి బిష్ణోయ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యువ ఆటగాళ్ల నుంచి అద్భుత ప్రదర్శనలు ఆశిస్తున్నాను" అని శాస్త్రి తెలిపాడు. ఇక టీ20 జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా, తిలక్ వర్మ వైస్-కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో అభిషేక్ శర్మ, రవి బిష్ణోయ్, ప్రసిద్ధ్ కృష్ణ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, హర్షిత్ రాణా, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ వంటి వారికి చోటు దక్కింది. మరోవైపు, వన్డే జట్టులోకి సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి వచ్చారు. తొడ కండరాల గాయం నుంచి కోలుకున్న కోహ్లీ ఈ సిరీస్‌తో పునరాగమనం చేయనుండగా, బుమ్రా పేస్ విభాగానికి నాయకత్వం వహిస్తాడు. ఈ జట్టు కూర్పుపై బ్యాటింగ్ దిగ్గజం సునీల్ గవాస్కర్ కూడా స్పందించాడు. "ఇంగ్లండ్ టూర్‌కు ఎంపికైన జట్టు ఆసక్తికరంగా ఉంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ వంటి యువ ప్రతిభావంతులు ఎలాంటి బౌలింగ్‌నైనా ఎదుర్కొని మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. వారికి ఇది గొప్ప అవకాశం" అని అభిప్రాయపడ్డాడు.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

# కుమార్తె అవంతిక పెళ్లి... ఖుష్బూ భావోద్వేగ పోస్ట్



**నటి ఖుష్బూ కుమార్తె అవంతిక సుందర్‌కు వివాహం**

**శ్రావణ్ శ్రీనివాసన్‌తో ఏడడుగులు వేసిన అవంతిక**

**కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య నిరాడంబరంగా వేడుక**

**ఆనందంతో మాటలు రావడం లేదంటూ ఖుష్బూ భావోద్వేగ పోస్ట్**

**నూతన దంపతులను ఆశీర్వదించాలని కోరిన నటి**

ప్రముఖ నటి, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ ఇంట పెళ్లి బాజాలు మోగడం తెలిసిందే. ఖుష్బూ కుమార్తె అవంతిక సుందర్‌కు శ్రావణ్ శ్రీనివాసన్‌తో వివాహం జరిగింది. ఈ సంతోషకరమైన వార్తను పంచుకుంటూ ఖుష్బూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సుదీర్ఘమైన, భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆనందంతో తమ కళ్లు చెమర్చాయని, ఇది తమ జీవితంలో మర్చిపోలేని మధుర క్షణమని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు.“ఈ సమయంలో ఆనందంతో మాకు మాటలు రావడం లేదు. తల్లిదండ్రులుగా, కుటుంబమే మాకు సర్వస్వం. పెళ్లిళ్లు స్వర్గంలో నిశ్చయమవుతాయని మేము నమ్ముతాం. మా ప్రియ కుమార్తె అవంతిక సుందర్‌కు, శ్రావణ్ శ్రీనివాసన్‌కు 2026 జూన్ 25న వివాహం జరిగిందని తెలియజేస్తున్నాం” అని ఆమె పేర్కొన్నారు.కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల ప్రేమ, ఆప్యాయతల మధ్య ఈ వివాహ వేడుక జరిగిందని, అందరి ఆత్మీయత ఈ వేడుకను ఎంతో మ్యాజికల్‌గా మార్చిందని ఖుష్బూ వివరించారు. ఇది చాలా కొద్దిమందితో, నిరాడంబరంగా జరుపుకున్న వేడుక అని, తమ పిల్లలు కోరుకున్నట్టే ఈ పెళ్లిని జరిపించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. “అవంతిక, శ్రావణ్ తమ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ తరుణంలో, వారిద్దరూ సంతోషంగా, అన్యోన్యంగా జీవించాలని కోరుకుంటూ మీ అందరి ప్రేమ, ఆశీస్సులు కావాలని కోరుతున్నాను. ఎంతో ప్రేమ, గర్వంతో మా నూతన వధూవరులు అవంతిక, శ్రావణ్‌ను మీకు పరిచయం చేస్తున్నాం” అంటూ ఆమె తన పోస్ట్‌ను ముగించారు.

## అలాంటి వ్యక్తినే చేసుకోండి.. లేదంటే పెళ్లే వద్దు!: గాయని చిన్మయి హాట్ కామెంట్స్

పూణె యువ వ్యాపారి కేతన్ అగర్వాల్ హత్య కేసు ఘటన సోషల్ మీడియాలో పురుషులు వర్సెస్ మహిళలు అనే జెండర్ వివాదానికి దారితీసింది. లోహగఢ్ కోటపై నుంచి కేతన్‌ను అతని కాబోయే భార్య సియా గోయల్, ఆమె ప్రియుడు కలిసి నెట్టేసి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలడంతో.. మహిళల ప్రవర్తనపై నెటిజన్లు చర్చ మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే ప్రముఖ నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్, ఆయన భార్య, గాయని చిన్మయి శ్రీపాద చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఇటీవలే రష్మిక మందన్నతో ‘ది గర్ల్‌ఫ్రెండ్’ అనే లేడీ ఓరియెంటెడ్ సినిమా తీసిన రాహుల్ రవీంద్రన్‌ను ట్యాగ్ చేస్తూ ఒక నెటిజన్ ఎక్స్ వేదికగా ఓ ప్రశ్న వేశాడు. “కేతన్ అగర్వాల్ ఘటనను చూసైనా పురుషులపై మహిళలు చేసే అరాచకాలపై ఓ సినిమా తీయండి” అని కోరాడు. దీనికి రాహుల్ చాలా పరిణతితో కూడిన సమాధానం ఇచ్చారు.“నేను దీనిని పురుషులపై మహిళలు చేస్తున్న అరాచకంగా చూడట్లేదు. మహిళల రూపంలో ఉన్న కొందరు సైకోలు చేసిన ఘోరమైన నేరంగా మాత్రమే చూస్తున్నాను” అని రాహుల్ బదులిచ్చారు. సమాజంలో మహిళలు రోజువారీ జీవితంలో ఎదుర్కొనే వివక్ష, పురుషుల అణచివేత ఆధారంగానే తాను ‘ది గర్ల్‌ఫ్రెండ్’ సినిమా తీశానని, వికృత మనస్తత్వంతో చేసే వ్యక్తిగత నేరాలను, సమాజంలో ఉండే వ్యవస్థాగత లోపాలను ఒకే తాటిపైకి తెచ్చి చూడలేమని ఆయన స్పష్టం చేశారు.భర్త ఇచ్చిన ఈ వివరణను స్క్రీన్ షాట్ తీసి చిన్మయి సోషల్ మీడియాలో షేర్ చేశారు. “ఇది చదవండి. పెళ్లి చేసుకుంటే రాహుల్ లాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తిని చేసుకోండి, లేదంటే పెళ్లి చేసుకోకుండా ప్రశాంతంగా ఉండండి.. కానీ బాధపడకండి. ఇదొక్కటే నా సలహా.. ఇక మిగతాది మీ ఇష్టం, మీ లైఫ్” అంటూ క్యాప్షన్ ఇచ్చారు. సమాజంలో జరిగే నేరాలకు జెండర్ రంగు పులిమి మాట్లాడకూడదంటూ రాహుల్ రవీంద్రన్ ఇచ్చిన కౌంటర్, దానికి చిన్మయి ఇచ్చిన మద్దతు ఇప్పుడు నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది.





# కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఇబ్బందులు పడ్డాను: కృతి సనన్

**‘కాక్‌టెయిల్-2’తో భారీ హిట్ కొట్టిన కృతి సనన్**

**తన తొలి ఫొటో షూట్, ర్యాంప్ వాక్ రెండూ ఫ్లాప్ అయ్యాయని వెల్లడి**

**టాలెంట్ లేకపోయినా కొందరు ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ కారణంగా అవకాశాలు పొందుతున్నారని విమర్శ**

కృతి సనన్ ఇటీవల ‘కాక్‌టెయిల్-2’తో బాలీవుడ్‌లో భారీ హిట్ సాధించింది. ప్రస్తుతం తెలుగు సినిమా పరిశ్రమ నుంచి బంపర్ ఆఫర్ అందుకుంది. విజయ్ దేవరకొండ, శౌర్యవ్‌తో కలిసి పాన్ ఇండియా స్థాయి చిత్రంలో కీలక పాత్రలో నటించనుందనే వార్త హల్‌చల్ చేస్తోంది. మరోవైపు, ఓ ఇంటర్వ్యూలో కృతి తన 12 ఏళ్ల సినిమా ప్రయాణం గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యింది.“ప్రారంభంలో చాలా కష్టాలు పడ్డాను. మోడలింగ్ రోజుల్లో నా మొదటి ఫొటో షూట్, మొదటి ర్యాంప్ వాక్ రెండూ పూర్తిగా ఫ్లాప్ అయ్యాయి. ఇంటికి వెళ్లి ఏడ్చాను. కానీ ఆపకుండా మళ్లీ ఆడిషన్లు చేశాను. ఆ పట్టుదలే నన్ను ఇక్కడి వరకు తీసుకొచ్చింది” అని గుర్తు చేసుకుంది.అంతేకాదు, బాలీవుడ్‌లోని నెపోటిజం పైనా కృతి తీవ్రంగా స్పందించింది. రణ్‌బీర్ కపూర్, అలియా భట్ లాంటి స్టార్ కిడ్స్ లో టాలెంట్ ఉందని, కష్టపడి నిరూపించుకున్నారని చెప్పిన కృతి... టాలెంట్ లేని కొందరు కేవలం ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ కారణంగా 8-9 ఏళ్ల పాటు వరుసగా అవకాశాలు పొందడం అన్యాయమని మండిపడింది. బ్యాక్‌గ్రౌండ్ లేని నటీనటులు మొదటి 2-3 ఏళ్లలోనే హిట్‌లు కొట్టకపోతే ఇండస్ట్రీ వారిని పక్కకు నెట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com